నేడు ప్రవచన మందిరం ప్రారంభం

మోతీనగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శంకర మఠం ఆవరణలో పునర్నిర్మించిన ప్రవచన మందిరాన్ని శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు శంకరమఠం ధర్మాధికారి సీఎస్ఆర్ మూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రారంభం సందర్భంగా వివిధ రకాల పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ ఉంటుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాలావత్ పూర్ణకి సన్మానం



పూర్ణని సన్మానిస్తున్న జేఎన్‌టీయూహెచ్ రెక్టార్, ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో ప్రముఖ భారతీయ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణని గురువారం సన్మానించారు. యూనివర్సిటీ రెక్టార్, ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, డైరెక్టర్లు డా. వసుమతి, డా. మాధవి కుమారి, డా. సుష్మా, డా. అరుణ కుమారి, డా. శోభారాణి, డా. గిరిధర్, డా. సాహూ చత్రపతి మాలావత్ పూర్ణని సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న బండి రమేష్

బాలానగర్: తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ జిట్టా సునీల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 2025 కేలండర్‌ను గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, పుష్పారెడ్డి, రమేష్, నయీమ్, భరత్, కిట్టు, పర్వేజ్, మోసిన్, రాహుల్‌సింగ్, వరహాల స్వామి, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ దుకాణ సముదాయాల వేలం



వేలంపాటలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

సుభాష్‌నగర్: దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలోని షట్టర్లను అద్దె నిమిత్తం గురువారం వేలం పాట నిర్వహించారు. తహసీల్దార్ మతిన్, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, హౌసింగ్ బోర్డు ఈఈ రవీందర్, డీఈ నర్సింహులు, ఏఈ వెంకటేశ్వర్ల సమక్షంలో స్థానికులే కాంకుడా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరై వేలం పాటలో పాల్గొన్నారు. షెటర్ల అద్దె కోసం రూ.7 వేల నుంచి రూ.18 వేల వరకు వేలం పాట పాడి సొంతం చేసుకున్నారు. అనంతరం వారికి అధికారులు సంబంధిత పత్రాలను అందజేశారు. మొత్తం 34 దుకాణాలను వేలం పాటలో కేటాయించామని, మిగతా వాటికి డీడీలు అందిన వెంటనే నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8 మంది బాల కార్మికులకు విముక్తి

జీడిమెట్ల: ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా గురువారం జీడిమెట్ల పీఎస్ పరిధిలో చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎనిమిది మంది చైల్డ్ లేబర్‌ను గుర్తించారు. బాలకార్మికులతో పని చేయిస్తున్న 8 మంది యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆపరేషన్‌స్మైల్‌లో ఎస్‌ఐ సుభాష్, ఆపరేషన్స్ స్మైల్ ఇన్‌చార్జి, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

జగద్గిరిగుట్ట: జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్, రాఘవేంద్ర కాలనీలోని ముత్యాలమ్మ ఆలయ 4వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అభిషేకం, అర్చన, శివ పార్వతుల కల్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, బీజేపీ నాయకులు భరతసింహారెడ్డి పూజలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కుంట సిద్ధిరాములు ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించిన అమ్మవారి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదు
- కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన



గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ నాయకులు

ఆల్విన్‌కాలనీ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హామీలను అమలు చేయాలని గురువారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌లు మాధవరం రోజాదేవి రంగారావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు మాట్లాడుతూ.. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ఎర్రబెల్లి సతీష్ రావు, వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన

బాలానగర్: జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్‌లను అరెస్టు చేసి రాంగోపాల్ పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ల నిరసన

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ జింకలవాడలో గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, ముద్దం నరసింహ యాదవ్ గురువారం వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

ఏ హామీ నెరవేర్చారు?

ఆల్విన్‌కాలనీ: అబద్ధపు మాటలు, బూటకపు హామీలతో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏ హామీలు నెరవేర్చిందని బీఆర్ఎస్ ఆల్విన్‌కాలనీ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రశ్నించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఓటు వేసి తప్పు చేశామన్నా మనోభావన ప్రజలకు కలిగిందన్నారు. రేవంత్ సర్కారుకు గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో రాములు గౌడ్, సాయిగౌడ్, సుబ్బరాజు, బాపూజీ, రాజు, హరి, రమేష్ సాగర్, రాజు, మనీష్, రాజు, మున్నీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మహిళా విభాగం నాయకురాళ్లు తదితరులు



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్‌లు



ఆల్విన్‌కాలనీలో గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన మల్లారెడ్డికి రూ.4.10 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును గురువారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, సత్యం గుప్తా, అంకరావు, అమర్, కరుణాకర్, హరికృష్ణ, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లకు మద్దతుగా తరలిన నేతలు



స్టేషన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: జీహెచ్ఎంసీ బడ్జెట్ సమావేశంలో నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని కోరిన నియోజకవర్గంలోని పలు డివిజన్ల కార్పొరేటర్లను అరెస్టు చేసి రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఉండటంతో డివిజన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఆయనకు మద్దతుగా పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ఫాన్, మేకల హరినాథ్, నాయకులు సయ్యద్ ఏజాజ్, మేరాజ్, గడ్డం నర్సింగ్‌రావు, పిట్లరాజు, గణేష్, మక్కాల సత్యనారాయణ, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, నాగేష్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ.. సన్మానం



ఈవో జీఏకే కృష్ణ దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు, సిబ్బంది

మోతీనగర్: మూసాపేట డివిజన్, పాండురంగనగర్‌లోని దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి జీఏకే కృష్ణ ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ సిబ్బంది, అర్చకులు జీఏకే కృష్ణ దంపతులను సన్మానించారు. పలువురు సిబ్బంది, అర్చకులు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండే ఈవో ఉద్యోగ విరమణ చేయటం బాధగా ఉన్నప్పటికీ ఆయన వద్ద ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఏదుల రాజు, సర్వేశ్వర్, అర్చకులు లక్ష్మణ శాస్త్రి, అనిల్ కుమార్ ఆచార్యులు, వెంకటాచార్యులు, సనత్‌చారి, సోమయ్య, రాజశేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

భారతి అల్ట్రాఫాస్ట్‌తో వేగంగా నిర్మాణం



గిఫ్టు అందజేస్తున్న భారతి సిమెంట్స్ టెక్నికల్ ఇంజినీర్ శివకుమార్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్

కుత్బుల్లాపూర్: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్- 5స్టార్ గ్రేడ్ తెలంగాణలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్ ఇంజినీర్ శివకుమార్ తెలిపారు. గురువారం సూరారంలోని శ్రీ తిరుమల ట్రేడర్స్ డీలర్ షాప్‌లో తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జీలు, రహదారులకు అల్ట్రాఫాస్ట్ సరైన ఎంపిక అని అన్నారు. సమావేశంలో డీలర్ నవీన్, అసిస్టెంట్ మేనేజర్ మార్కెటింగ్ రాజేంద్ర ప్రసాద్, 15 మంది మేస్త్రీలు పాల్గొన్నారు.

చెత్తను తరలిస్తుండగా విస్ఫోటనం



రంగారెడ్డినగర్: రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను తరలిస్తుండగా విస్ఫోటనం జరిగి ఓ మహిళా కార్మికురాలు గాయపడింది. ఈ ఘటన కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి రంగారెడ్డినగర్‌లోని సీఐఏ గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో గాంధీనగర్ సీఐఏ పరిధిలోని ప్లాట్ నంబరు 113 సమీపంలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను ఇద్దరు కార్మికులు ట్రాక్టర్‌లో వేస్తున్నారు. ఈ క్రమంలో ఓ సంచిలో ఉన్న చెత్తను తీసే క్రమంలో అది విస్ఫోటనం చెందడంతో జగద్గిరిగుట్టకు చెందిన లీలమ్మకు తీవ్రగాయమైంది. ఆమె పాదం బొటన వేలు ఛిద్రమై రక్తస్రావమైంది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన లీలమ్మను జగద్గిరిగుట్టలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. లీలమ్మ 12 సంవత్సరాలుగా ఐలాలో కాంట్రాక్ట్ కార్మికురాలిగా పని చేస్తోంది. పారిశుధ్య కార్మికులకు బూట్లు, చేతి గ్లౌజ్‌లు ఇవ్వకుండానే పనులు చేయిస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాలానగర్: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. ఎక్కడో హతమార్చి ఇక్కడ పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. తల, మొహంపై రక్తపు గాయాలున్నాయి. కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు ఎవరైనా ఉంటే బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ నరసింహులు కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



డ్రైనేజీ సమస్య తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ఆయా డివిజన్‌లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారం కొంపల్లి మున్సిపాలిటీలో ఆయన పర్యటించారు. దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుంచి కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం, బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కొటి, అపర్ణ ఫేజ్ 3 తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు మూడు సంవత్సరాలుగా దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుంచి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు, డ్రైనేజీ పనులు నిలిచిపోయాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ లైన్‌లు వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌తో సమావేశమై అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జెమ్మి దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

సుభాష్‌నగర్: గాజులరామారం సర్వే నంబర్ 307లోని ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్‌లో రెండు చోట్ల నిర్మాణాలు చేపట్టారని సమాచారం అందడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం నేతృత్వంలో గురువారం ఎనిమిది గదులను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సెలవు దినాల్లో సైతం నిర్మాణాలు చేపట్టకుండా నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

శ్మశాన వాటిక సమస్యలు పరిష్కరిస్తా



సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: ముస్లిం శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అల్లాపూర్ డివిజన్‌కు సంబంధించిన ముస్లింలు ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. శ్మశానవాటిక, పలు సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా శనివారం అల్లాపూర్ డివిజన్‌లోని శ్మశానవాటికలను పరిశీలిస్తానని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మూసాపేట: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ బాబురావుతో కలిసి మూసాపేటకు చెందిన శ్రీశైలంకు రూ.60 వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకానికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు.

ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



అవార్డు అందజేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో గురువారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్‌లకు ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు మనస్సు ప్రశాంతంగా ఉంచుకొని డ్యూటీకి వెళ్లాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో, పాఠశాలల్లో, కళాశాలల్లో ట్రాఫిక్‌పై అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్, డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ మెకానిక్ రాజేశ్వరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ మేయర్‌గా ఉండే అర్హత లేదు



పోలీస్‌స్టేషన్‌లో కార్పొరేటర్‌లతో సబిహా బేగం

మోతీనగర్: పాలన చేతకాని ప్రభుత్వం ప్రశ్నించిన తమను దౌర్జన్యంగా అరెస్టు చేసిందని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో తమ గొంతు నొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశం నుంచి తమను బలవంతంగా తీసుకురావటం దారుణమన్నారు. అనంతరం వారిని రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పది మంది కార్పొరేటర్‌ల బలం లేని విజయలక్ష్మికి మేయర్‌గా ఉండే అర్హత లేదన్నారు. ఆమె వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

ఓల్డ్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి బీఆర్ అంబేడ్కర్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఆనంద్‌బాబును గురువారం రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ, బీజేపీ జిల్లా కన్వీనర్ మక్కాల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్‌లో జరుగుతున్న వ్యాపారాలు, రైతుల విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాల్‌రాజు, నాయకులు నాగేష్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆనంద్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

దేశానికి గాంధీ సేవలు మరువలేం



హెచ్ఏఎల్ పార్కులో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న యాదగిరి తదితరులు



నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: దేశానికి గాంధీ చేసిన సేవలు మరువలేం అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా హెచ్ఏఎల్ పార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ కలలు సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షాయిన్‌షా, గౌస్, అమ్జద్, అక్రమ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి

మూసాపేట: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గుడ్‌మార్నింగ్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాకర్స్ రవీందర్, కె. భిక్షపతి, వెంకటేశ్వర్లు, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, వివరాజ్, పట్టాభిరెడ్డి, నర్సింగ్ రావు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

- హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. 420 బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం జీడిమెట్ల గ్రామ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభయహస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా కాంగ్రెస్ పాలన తయారైందన్నారు. 'ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవడమేనా? మీరు కోరుకున్న మార్పు. ఇదేనా మీరు చూపిస్తామన్న అసలైన మార్పు' అని ప్రశ్నించారు. గురుకులాల్లో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉన్నత చదువులు అభ్యసించే విధంగా తమ ప్రభుత్వం పని చేసిందన్నారు. పురుగులన్నంతో 55 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ఘనకీర్తి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2021లో కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆన్‌లైన్ విధానం ద్వారా సుమారు 6,47,479 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని గుర్తు చేశారు. హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ దండుగుల అఖిల్, ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ నాయక్, మహేష్, రతన్, రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.